క్లుప్తంగా

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ నాగమల్లేశ్వరి

తనకల్లు: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ పీడీ నాగమల్లేశ్వరి అన్నారు. చీకటిమానిపల్లి ఆంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, జయమ్మ, రఫీమున్నీసా, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెండర్లపై రేపు అవగాహన

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఖాళీ స్థలాలు, షాపులు బాడుగకు ఇవ్వడంపై సోమవారం ఉదయం 11 గంటలకు డీఎం కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ డీఎం హరిత శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు హాజరుకావాలని కోరారు.

చెన్నేకొత్తపల్లి ఎస్‌ఐగా సత్యనారాయణ



చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి నూతన ఎస్‌ఐగా సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన శ్రీసత్యసాయి జిల్లా వీఆర్ నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేస్తున్న వెంకటేశ్వర్లు బదిలీపై పెనుకొండకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు, జూదాలు, అక్రమ మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. మండల ప్రజలు సహకరించాలన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోండి


సాయివందనను సత్కరిస్తున్న 'సంస్కృతి' యాజమాన్యం

పుట్టపర్తి అర్బన్: ప్రతి విద్యార్థి సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలని యాక్సెంచర్ సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్ సాయి వందన పేర్కొన్నారు. శనివారం ఆమె పుట్టపర్తి సమీపంలోని సంస్కృతి విద్యాసంస్థల్లో సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ సైబర్ సెక్యూరిటీపై ఆధారపడతారన్నారు. ప్రస్తుత ట్రెండ్, నైపుణ్యాలను, సవాళ్లను, డిజిటల్ సమాచార భద్రతపై పలు సూచనలు చేశారు. అనంతరం సంస్కృతి యాజమాన్యం ఆమెను ఘనంగా సత్కరించింది.

ట్రాన్స్‌కో ఏఈగా శ్రీనివాసులు

గాండ్లపెంట: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మండల ఏఈగా ఎం.కే శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గోరంట్ల నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ సిబ్బంది, ఎల్‌ఐ, లైన్‌మెన్లు నూతన ఏఈకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏఈ గాజులవారిపల్లి, మలమీదపల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్లను పరిశీలించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


నగదు అందిస్తున్న డా. బత్తల వెంకటరమణ

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లికి చెందిన చిన్నరెడ్డెన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం చిన్నరెడ్డెన్న కర్మకాండ కోసం అతడి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్ రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈమేరకు శనివారం తన చిన్నాన్న డా. బత్తల వెంకటరమణ, తమ్ముడు రాంప్రసాద్ చేతుల మీదుగా నగదు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, కాంట్రాక్టర్ బాబా, చికెన్ జకీర్, ముబారక్ పాల్గొన్నారు.

ఇద్దరు వైఎస్సార్‌సీపీ నేతల సస్పెన్షన్

ముదిగుబ్బ: పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ముదిగుబ్బ మండలానికి చెందిన సేవేనాయక్, ఇస్లావత్ నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

ఖాద్రీశా.. బాబుకు సద్బుద్ధి ప్రసాదించు..

- తిరుమల లడ్డూపై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసన
- ఆలయాల్లో పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు


గాండ్లపెంట గంగాభవాని ఆలయంలో వైఎస్సార్‌సీపీ నేతల పూజలు


కొత్తచెరువు ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


చిగిచెర్లలో నాగులకట్ట వద్ద పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


కనగానపల్లి మండలం తగరకుంట గులగాని వేంకటేశ్వర దేవాలయంలో..


బత్తలపల్లిలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు


బుక్కపట్నంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

కదిరి టౌన్: ఖాద్రీశా.. తిరుమల లడ్డూకు అపఖ్యాతిని తెచ్చిపెట్టిన సీఎం చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించూ అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు కదిరి లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నారు. పార్టీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి భారీ ర్యాలీగా వెళ్లి ఖాద్రీ ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయం ముందు భాగంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ దుర్బుద్ధితో వెంకన్న లడ్డూపై అసత్య ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. తిరుమల లడ్డూకు అపఖ్యాతిని తెచ్చిపెట్టిన చంద్రబాబుకు ఖాద్రీశుడు గుణపాఠం చెప్పాలన్నారు. ఎంపీపీలు తోట ఆమర్‌నాథ్‌రెడ్డి, రఫిక్, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మాజీ సీఎం జగన్‌పై అసత్య ఆరోపణలు మాని చంద్రబాబు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైఎస్సార్‌సీపీ నాయకులు హితవు పలికారు. తిరుమల లడ్డూ ప్రసాదం పవిత్రతకు మచ్చ తెచ్చేలా వ్యవహరించిన సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని వారు శనివారం స్థానిక గంగాభవాని, శివాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహాగౌడ్, సర్పంచ్ నాగభూషణం రెడ్డి, మాజీ డైరెక్టర్లు మేకల నరసింహులు, ఫారుక్, నాయకులు కృష్ణారెడ్డి, పామిడి ఇక్బాల్, రామకృష్ణారెడ్డి, రామాంజులరెడ్డి, శివ, ఖలీల్, నాగరాజు, అన్వర్, చంద్ర, పాయకట్టు చంద్ర, రామాంజుల రెడ్డి, రాజారెడ్డి, ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

తనకల్లు: సీఎం చంద్రబాబు మత రాజకీయాలను మానుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ స్థానిక షిర్డీ సాయిబాబా మందిరంలో నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల పవిత్రతను, లడ్డూ ప్రసాదాన్ని చంద్రబాబు అపహాస్యం చేశారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ అడగడం దారుణమన్నారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బైక్ భాస్కర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, నాయకులు శ్రీనివాసులునాయుడు, భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి, నీలకంఠారెడ్డి, అశోక్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, రామ్‌దేశాయ్, పూల శంకర్, చిదానందరెడ్డి, సిద్దారెడ్డి, అబ్దుల్ కలాం, బాబా ఫక్రుద్దీన్, పూల శీనా, సమరసింహారెడ్డి, చంద్రమోహన్, చాంద్‌బాషా, నిజాం, బయారెడ్డి, ఆనందరెడ్డి, జగదీష్, రామమోహన్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: తిరుమల లడ్డూను రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ నేతలు విమర్శించారు. సీఎం చంద్రబాబు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ చిల్లవారిపల్లి కాటికోటేశ్వర క్షేత్రం, కునుకుంట్ల ఓసూరమ్మ, దాడితోట, పెద్దమ్మ, చిల్లకొండయ్యపల్లి, శివాలయం, శివంపల్లిలో పూజలు చేపట్టారు. స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి పార్టీ శ్రేణులతో కలసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ హయాంలో తిరుపతి లడ్డూ కల్తీ అయిందని చంద్రబాబు ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. నాయకులు తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు బాబాఫక్రొద్దీన్, విశ్వనాథ్, నాగిరెడ్డి, శివ, నారాయణరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, వెంకటశివ, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని దేవుళ్లను వేడుకున్నట్లు బత్తలపల్లి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని 13 గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాల్లో ప్రధాన ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పూజలు నిర్వహించారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్, మనోహర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, చర్మాల సురేష్, శంకర్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: తిరుమల లడ్డూకు అపఖ్యాతిని తెచ్చిపెట్టిన సీఎం చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించూ అంటూ స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ రాజునాయుడు, జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయలేక సీఎం చంద్రబాబు తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ తుమ్మల పర్వీన్‌భాను, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, లక్ష్మిరెడ్డి, రామసుబ్బారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వెంకట రంగారెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ డీలర్లు పాల్గొన్నారు.

నల్లమాడ: వంద రోజుల పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం చంద్రబాబు తిరుపతి లడ్డు 'కల్తీ' కట్టుకథను తెరపైకి తెచ్చారని వైఎస్సార్ సీపీ నాయకులు మండిపడ్డారు. తిరుపతి లడ్డుపై చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా శనివారం స్థానిక శ్రీరామ స్వామి ఆలయంలో సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొరకల రమణ, కుళ్లాయినాయక్, నాగరాజునాయుడు ఎంపీపీ దుంగావత్ సునీతా బాయి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ, సర్పంచ్‌లు కుళ్లాయప్ప, ప్రసాద్, బొజ్జేనాయక్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రసూల్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రంగప్ప, దుద్దుకుంట వెంకటరెడ్డి, కుళ్లాయి నాయక్, నల్లమాడ పట్టణ కన్వీనర్ గోవిందరెడ్డి, అరవిందరెడ్డి, నాగరాజునాయుడు, యర్ర సూరి, నాగప్ప, కమలాకర్‌నాయుడు, నరసింహమూర్తి, మహమ్మద్ రఫీ, షంషీర్, మాధవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, చంద్రహాసరెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం: ముఖ్యమంత్రి చంద్రబాబుకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టెంకాయలు కొట్టి బాబు చేసిన పాపం ప్రక్షాళన కావాలని స్వామి వారిని ప్రార్థించారు. పట్టణంలోని 40వార్డులతో పాటు నియోజకవర్గంలోని ప్రతి పంచాయితీ, పల్లె ప్రాంతాలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు వాటి నుంచి ప్రజల దృష్టి మరల్చాలనే ఉద్దేశంతో తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరుమలకు రాకుండా అడ్డుకునేందుకు అరాచక శక్తులను రంగంలోకి దింపారన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు నీలూరి ప్రకాష్, బాలిరెడ్డి, కౌన్సిలర్లు కడప రంగస్వామి, జేసీబీ రమణ, అత్తార్ జిలాన్‌బాషా, గజ్జల శివ, నాయకులు మట్టిద్దుల కేశవరెడ్డి, బడన్నపల్లి కేశవరెడ్డి కత్తె పెద్దన్న, అజంతా కృష్ణ, బడన్నపల్లి నర్సింహులు, కొండ్రెడ్డి రమణారెడ్డి, కుమారస్వామి, కేశగాళ్ల కృష్ణమూర్తి, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, దేవరకొండ రమేష్, బైముతక రమణ, చెలిమి రామయ్య, శంకరనాయుడు, సహదేవరెడ్డి, పోతుకుంట రాజు, పాలబావి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: ఎన్నికల హామీలు నెరవేర్చలేక సీఎం చంద్రబాబు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో శనివారం సీఎం చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ అపవిత్రమైందంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, ఎంపీపీ రమణారెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, పుడా మాజీ చైర్మన్ లక్ష్మీనరసమ్మ, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సూర్యాగౌడ్, పవన్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు అగరబత్తుల నాగరాజు, రఫీ, నాయకులు రుషీకేశవరెడ్డి, లింగాల భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, నారాయణరెడ్డి, బెస్త రమేష్, హనుమంత రెడ్డి, కన్యాకుమారి, హరినాథ్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఫోటోసాయి, నరశింహులు, ఓబుళేసు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: తిరుమల లడ్డూ విషయంలో సీఎం చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం కొత్తచెరువులోని సంగమేశ్వర పుణ్యక్షేత్రంలో వైఎస్సార్ సీపీ నాయకులు పూజలు చేశారు. చంద్రబాబు ఎన్నికల హామీలపై ప్రజల దృష్టిని మరల్చేందుకే తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఏడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ రెడ్డెప్పరెడ్డి, వాల్మీకి శంకర్, టౌన్ కన్వీనర్ ముద్దల బాస్కర్, సర్పంచ్‌లు రాధానాగరాజు, సంజీవరాయుడు, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, వైస్ సర్పంచ్ యుగంధర్, నాయకులు ఎల్లప్ప, కృష్ణమూర్తి, బళ్ళారిబాబు, విజయకుమార్, ఫణిశేఖర్, అవుల అశోక్, అంజనేయులు, పూజారి పెద్దన్న, మోహన్, రాము పాల్గొన్నారు.

కనగానపల్లి/రామగిరి: అబద్ధపు మాటలతో తిరుమల లడ్డూను అపవిత్రం చేసిన సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవుడిని ప్రార్థించారు. శనివారం నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించారు. తగరకుంట గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు మారుతిప్రసాద్, ఎంపీటీసీ క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు గులగానయ్య కొండపై ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తగరకుంట నారాయణస్వామి, చంద్ర, యలకుంట్ల అమరనాథరెడ్డి, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

రామగిరిలో ఏడు చోట్ల పూజలు

తిరుమల వెంకన్న స్వామి పవిత్రను కాపాడాలంటూ మండలంలోని మాదాపురం, నసనకోట పంచాయతీలు మినహా మిగిలిన ఏడు పంచాయతీల్లోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు స్థానిక దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగమ్మ, జెడ్పీటీసీ నాగార్జున, పార్టీ కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లిలో పూజలు చేస్తున్న నాయకులు


రామగిరి మండలం పోలేపల్లిలోని దేవాలయంలో..

ధర్మవరం రూరల్: తిరుమల లడ్డూ విషయంలో సీఎం చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని చిగిచెర్లలోని నాగులకట్ట వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పూజలు నిర్వహించారు. శాప్ మాజీ డైరెక్టర్ ఓబిరెడ్డి, సర్పంచ్ బాబయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: ధర్మవరం టీచర్స్ కాలనీలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యర్రగుంట భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు దేవరకొండ రమేష్, వెంకటరమణస్వామి, వెంకటశివ, నిమ్మ మురళి, శివశంకర్, సోమశేఖర్‌రెడ్డి, శేఖర్, విశ్వనాథ్, సుధాకర్, చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం బుక్కపట్నం లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దరాంపురం కేశప్ప, అగ్రి అడ్వైజరీ బోర్డు మాజీ జిల్లా చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్, జెడ్పీటీసీ భర్త గోవర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, గౌనికవారిపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, మండల బూత్‌లెవల్ మేనేజర్ పతంజలి, బుచ్చయ్యగారిపల్లి వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి, నీలూరి ఈశ్వర్, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు మహేష్, మాజీ డీలర్లు శీనా, శంకర్, అమర్‌నాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బట్టల కేశప్ప అగ్రహారం బాబు, ఎంపీటీసీ హర్షవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, భగవంతరెడ్డి, చిట్రా నారాయణస్వామి, వన్నూరప్ప పాల్గొన్నారు.

ముదిగుబ్బ: తిరుమల లడ్డూ విషయంలో సీఎం చంద్రబాబుకు బుద్ధి ప్రసాదించాలని కొడవండ్లపల్లి, గాండ్లవారిపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లడ్డూపై దుష్ప్రచారం సిగ్గుచేటు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

చెన్నేకొత్తపల్లి: సీఎం చంద్రబాబు లడ్డూ ప్రసాదంపై దుష్ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ మండల వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనుమ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామికి పూజలు చేయించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు లడ్డూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు బుద్ధి మార్చాలని ప్రార్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలీశ్రీనాథ్, సత్యనారాయణరెడ్డి, డోలా రామచంద్రారెడ్డి, రామక్రిష్టారెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, ఆదిరెడ్డి, లింగారెడ్డి, ఓబిరెడ్డి, రంగారెడ్డి, మందల నరసింహులు, అంజి, క్రిష్టారెడ్డి, నరసింహులు, చెన్నారెడ్డి, నగేష్, రామాంజనేయులు, నారాయణ రెడ్డి, రామాంజి వివిధ గ్రామాల నుంచి పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.


తనకల్లులో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


నల్లమాడ రామస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


తాడిమర్రిలో ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు


ఓడీచెరువులో పూజలు చేస్తున్న నాయకులు

కదిరి వాసికి డాక్టరేట్


చంద్రశేఖర్

కదిరి అర్బన్: పట్టణానికి చెందిన ఎం చంద్రశేఖర్‌కు కుప్పం ద్రవిడ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈయన బయోటెక్నాలజీ విభాగంలో డా.శ్రీప్రియ పర్యవేక్షణలో న్యూట్రసూటికల్ యాక్టివిటీ ఆఫ్ సెలక్టెడ్ ఎథనోబొటానికల్ నాప్తమ్స్ ఆఫ్ రాయలసీమ డిస్ట్రిక్ అన్న అంశంపై పరిశోధన చేశారు.

'వారిపై చర్యలు తీసుకోండి'

ధర్మవరం అర్బన్: విద్యార్థి సంఘాల ముసుగులో డబ్బు డిమాండ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు కోరారు. ఈమేరకు శనివారం వారు మంత్రి సత్యకుమార్‌తోపాటు డీఎస్పీ శ్రీనివాసులు, వన్‌టౌన్, టూటౌన్ సీఐలు నాగేంద్రప్రసాద్, రెడ్డప్పకు వినతిపత్రం అందజేశారు. విద్యాసంస్థలు నిర్వహించుకోవడానికి వీలులేకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు.

వేరుశనగలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: మండల కేంద్రంలోని సర్వే నంబర్ 296–2డి కపాడం సావిత్రమ్మ వేరుశనగ పొలంలో శనివారం వ్యవసాయాధికారులు పంట కోత ప్రయోగం నిర్వహించారు. నిర్ణీత విస్తీర్ణంలో 1.850 కేజీల దిగుబడి వచ్చినట్లు ఏఓ ఓబిరెడ్డి, ఏఎస్‌ఓ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు. ఏఈఓ ఉపేంద్రరెడ్డి, వీహెచ్‌ఏ హరిప్రియ, వీఆర్‌ఏ నరసింహులు, బాబు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాషువా, భగత్‌సింగ్ జయంతి

పుట్టపర్తి: బుక్కపట్నం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రముఖ కవి గుర్రం జాషువా, భగత్‌సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రవికుమార్ వారి సేవలను కొనియాడారు. అధ్యాపకులు శ్రీనివాసులు, ఓబిలేసు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి

ధర్మవరం అర్బన్: భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పీఎస్‌యూ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని పీఎస్‌యూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీఎస్‌యు పట్టణ అధ్యక్షుడు నందకిషోర్, నాయకులు సాయి, చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అమడగూరు: భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని శనివారం అమడగూరు యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. వక్తలు భగత్‌సింగ్ పోరాటాలను గుర్తు చేశారు. అమడగూరు యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్, ఎంఈఓ జిలాన్‌బాషా, యూత్ నాయకులు రామాంజి, మూర్తి, శివ, కాలేశా, సూరన్న, వంశి, పవన్, రాజా, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

తనకల్లు: కోటూరు వద్ద పేకాట ఆడుతున్న 8 మంది జూదరులను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ గోపి శనివారం తెలిపారు. నిందితుల నుంచి 10,165 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

సంక్షిప్త సమాచారం

రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా మహదేవ

కనగానపల్లి: సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా కొండపల్లి మహదేవను ఎన్నుకున్నారు. మండల సీపీఐ నాయకుడి నుంచి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎదిగిన మహదేవ రైతు సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారు.

ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోండి

కదిరి అర్బన్: ఇళ్లు మంజూరైన వారు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం సమీపంలో శనివారం గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం జరిగింది. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న కాలనీలను ఎన్‌టీఆర్ నగర్‌గా మారుస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, హౌసింగ్ డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు. నున్నపుగుట్ట తండాలో జరిగిన కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ సుబ్బారావ్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోలప్ప, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్చిలోపు ఇళ్లు నిర్మించుకోండి

పుట్టపర్తి టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని లేఔట్లలోని లబ్ధిదారులు వచ్చే మార్చిలోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, ఎమ్మెల్యే సింధూరారెడ్డి సూచించారు. శనివారం బ్రాహ్మణపల్లి లే ఔవుట్‌లో గృహ నిర్మాణ లబ్ధిదారులకు మన ఇల్లు మన గౌరవం పేరుతో సమావేశం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, డీఈ వెంకటరమణారెడ్డి, ఏఈ ప్రవల్లిక పాల్గొన్నారు.

కార్మికుల నిరసన

ముదిగుబ్బ: పెండింగ్‌లో వున్న 13 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలంటు ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి కార్మికులకు 7 నెలల వేతనాలు, తమకు 13 నెలల వేతనాలు చెల్లించాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

నల్లచెరువు: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్ సుజైన్ రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీలు షఫి, సంధ్య శనివారం తెలిపారు. అండర్–17 విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో సుజైన్ మొదటి స్థానంలో నిలిచి త్వరలో శ్రీకాకులంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

నల్లచెరువు: స్థానిక బస్టాండు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన రాజు బైక్‌పై బస్టాండు వద్ద రోడ్డు దాటుతుండగా కారు ఢీకొంది. ఘటనలో అతడి తలకు తీవ్రగాయాలయ్యాయి.స్థానికులు వెంటనే అతడిని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కదిరి టౌన్: ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళ శనివారం మృతి చెందింది. వివరాలు.. పట్టణంలోని నల్లగుట్ట వీధికి చెందిన ప్రభావతి(26) భర్త రంజిత్‌కుమార్ ఇంటికి లేటుగా వస్తున్నాడంటూ గొడవపడింది. ఈక్రమంలో శుక్రవారం విషద్రావకం తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమె స్థానికులు గమనించి స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తర్వాత వైద్యుల సూచనల మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రామక్రిష్ణ తెలిపారు.

మానవ హక్కుల కమిషన్ సభ్యుడిగా సూర్యనారాయణ

కదిరి టౌన్: మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ జాతీయ సభ్యుడిగా పట్టణానికి చెందిన ఎ.సూర్యనారాయణ ఎంపికయ్యారు. ఢిల్లీలో శనివారం జరిగిన సమావేశంలో కేంద్ర టెక్స్‌టైల్ మినిష్టర్ సయ్యద్ షానవాజ్, బాలీవుడ్ నటి శిల్పాశెట్టి ఆయనకు ధ్రువపత్రం అందజేశారు.

రోడ్డు నియమాలను అతిక్రమిస్తే చర్యలు

తనకల్లు: రోడ్డు నియమాలను అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ గోపి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆటోలకు సీరియల్ నంబర్లు కేటాయించారు.